క్లుప్తంగా

రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలి



విజయం సాధించినవారిని అభినందిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ

టెక్కలి: స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో విజయం సాధించిన వైఎస్సార్‌సీపీ మద్దతుదారులంతా పార్టీ బలోపేతానికి రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సూచించారు. పంచాయతీల ఉప ఎన్నికల్లో విజయం సాధించిన వైఎస్సార్‌సీపీ మద్దతుదారులను తన కార్యాలయంలో శనివారం అభినందించారు. కార్యక్రమంలో సంతబొమ్మాళి జెడ్పీటీసీ పి.వసంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర భూసర్వేతో రైతులకు మేలు



భూహక్కు పత్రాలతో రైతులు

ఇచ్ఛాపురం రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సమగ్ర భూసర్వేతో రైతులకు మేలు జరుగుతుందని జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ అన్నారు. మండలంలోని మశాఖపురం పంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా 458 మంది రైతులకు భూహక్కు పత్రాలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు భూహక్కు పత్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉప తహసీల్దార్ శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ ఆశి తులసమ్మ, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, మాజీ జెడ్పీటీసీ దక్కత నూకయ్యరెడ్డి, రంగాల జానీ, ఎస్.చిరంజీవి, ఆశి పురుషోత్తమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టెక్కలిని సీఎంకు కానుకగా ఇద్దాం



మాట్లాడుతున్న పేరాడ తిలక్

కోటబొమ్మాళి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టెక్కలిలో విజయం సాధించి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇద్దామని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలతో సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టెక్కలి నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.1,500 కోట్లు ఇప్పటివరకు కేటాయించిందని తెలియజేశారు. దమ్ముంటే టెక్కలి నియోజకవర్గం అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని అచ్చెన్నాయుడికి సవాల్ విసిరారు. సమావేశంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లయ్య, వైస్ ఎంపీపీ దుక్క రోజారాణి, ఎంపీటీసీ అన్నెపు రామారావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, సర్పంచ్‌లు నూక సత్యరాజ్, బమ్మిడి గణపతి, పేడాడ వెంకటరావు, ఎస్.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ పలకరింపు



సమస్యలు తెలుసుకుంటున్న కౌన్సిలర్ బృందావతి

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 19వ వార్డులో శనివారం ఇంటింటికీ పలకరింపు కార్యక్రమం వార్డు కౌన్సిలర్ శిష్టు బృందావతి, వార్డు ఇన్‌చార్జి శిష్టు గోపిలు ఆధ్వర్యంలో జరిగింది. ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాలను ఇంటింటికీ వెళ్లి అడిగి తెలుసుకున్నారు. అర్హులైనవారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మణి, బమ్మిడి జమున, కోనారి ఆది, బగాది సింహాచలం, పిట్ట భాస్కరరావు, సీపాన లోకేష్, చిరంజీవి, వికాష్ తదితరులు పాల్గొన్నారు.

'జీడి పంటకు మద్దతు ధర కల్పించాలి'

వజ్రపుకొత్తూరు రూరల్: ఉద్దాన ప్రజల జీవనాధారమైన జీడి పంటకు మద్దతు ధర కల్పించాలని ఏపీ రైతు సంఘ నాయకులు కె.బాలాజీ, టి.భాస్కరరావు కోరారు. జీడి పంటకు మద్దతు ధర కల్పించాలని కోరుతూ ఉద్దాన ప్రాంతంలో శనివారం సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర లేకపోవడంతో ఏళ్ల తరబడి దళారుల చేతిలో మోసపోతున్నారని అవేదన వ్యక్తం చేశారు. 80 కేజీల జీడి పిక్కల బస్తాను రూ.16 వేలకు నేరుగా ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని కోరారు. అలాగే ఉద్దాన ప్రాంతం జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు దుబ్బ భాస్కరరావు, డి.భానుమతి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఉప ఎన్నికలు



మందస: ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డు మెంబర్లకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎన్నికల అధికారులు

- వైఎస్సార్‌సీపీ మద్దతుదారుల విజయకేతనం

టెక్కలి: మండలంలోని నరసింగపల్లి పంచాయతీ 7వ వార్డుకు శనివారం జరిగిన ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికలో వైఎస్సార్‌సీపీ బలపరచిన అభ్యర్థి మెండ పావని 96 ఓట్ల మెజారిటీతో విజయం సాధించింది. టీడీపీ బలపరిచిన అభ్యర్థి సింగుపురం మోహిని 28 ఓట్లుతో ఓటమి పాలయ్యారు. ఈ వార్డులో మొత్తం 219 ఓట్లుకు గాను 156 ఓట్లు పోలయ్యాయి. ఇందులో మెండ పావనికు 124 ఓట్లు, సింగుపురం మోహినికి 28 ఓట్లు పోలవ్వగా, 4 ఓట్లు చెల్లనవిగా గుర్తించారు. పోలింగ్ అధికారి గోవిందరావు పర్యవేక్షణలో ఎక్కడా ఎటువంటి అల్లర్లు లేకుండా ఎస్ఐ రామకృష్ణ తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. మండల ఎన్నికల సహాయ అధికారి హెచ్.వి.రమణమూర్తి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం మెండ పావనికు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. ఆమెతో పాటు సర్పంచ్ రౌతు జయమోహన్, వైఎస్సార్‌సీపీ నాయకుడు మెండ భాస్కర్, పోలాకి వీర వసంత్, బైరాగి, చిన్నబాబు, కిరణ్, మధు, ముఖలింగాపురం సర్పంచ్ బి.రాకేష్ తదితరులు ఉన్నారు.

వజ్రపుకొత్తూరులో...

వజ్రపుకొత్తూరు మండలంలో ఉద్దానం గోపినాథపురం పంచాయతీ 4వ వార్డుకు జరిగిన ఉప ఎన్నికలో వైఎస్సార్‌సీపీ మద్దతుదారుడు విజయం సాధించాడు. ఏడాది క్రితం 4వ వార్డు సభ్యుడు కె.భీమారావు మృతి చెందడంతో శనివారం ఉప ఎన్నిక జరిగింది. ఎన్నికలో వైఎస్సార్‌సీపీ మద్దతుతో కర్ని కృష్ణారావు, టీడీపీ మద్దతుతో కర్ని గంగయ్య పోటీ చేశారు. స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల వద్ద ఎస్ఐ వై.మధుసూదనరావు ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పోలింగ్ జరిగింది. 125 మంది ఓటర్లకు గాను 61 ఓట్లు పోలైయ్యాయి. దీనిలో టీడీపీ బలపరిచిన అభ్యర్థి కర్ని గంగయ్యకు 25 ఓట్లు, వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థి కర్ని కృష్ణారావుకు 36 ఓట్లు రావడంతో, కృష్ణారావు 11 ఓట్లు మెజార్టీతో విజయం సాధించారు. గెలిపొందిన అభ్యర్థికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి బమ్మిడి ధనుంజయరావు ధ్రువీకరణ పత్రం అందజేశారు. కృష్ణారావును సర్పంచ్ కర్ని శ్రీను, వైఎస్సార్‌సీపీ మండల అధికార ప్రతినిధి కొల్లి రమేష్, క్లస్టర్ ఇన్‌చార్జి మద్దిల హరినారాయణ, ఎంపీటీసీ సభ్యుడు కర్ని లోకనాథం, జోగారావు, మోహనరావు తదితరులు అభినందనలు తెలిపారు.

వార్డు మెంబర్లు ఏకగ్రీవం

మందస: మండలంలోని ఉప ఎన్నికలకు సంబంధించి మూడు వార్డు మెంబర్లు ఏకగ్రీవమయ్యాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో మూలిపాడు పంచాయతీలోని 6వ వార్డుకు కలిగాన వరప్రసాద్, జిల్లుండ 1వ వార్డుకు తలగాన నిర్మల, భేతాళపురం 1వ వార్డుకు సంగారు కృష్ణారావు నామినేషన్లు పత్రాలను అందజేయగా, ఆయా వార్డులకు ఒక్కో నామినేషన్ మాత్రమే దాఖలయ్యాయి. దీంతో ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డు మెంబర్లు కలిగాన వరప్రసాద్, తలగాన నిర్మల, సంగారు కృష్ణారావులకు ఎన్నికల అధికారులు ఎం.లక్ష్మణరావు, ఎం.భాస్కరరావులు ధ్రువీకరణ పత్రాలు శనివారం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, వైస్ ఎంపీపీ సీర ప్రసాద్, మూలిపాడు సర్పంచ్ గుసిరి వెంకటరావు, సచివాలయం కార్యదర్శి బొంతు రమణ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు తలగాన హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పలాస: మండలంలోని లక్ష్మీపురం పంచాయతీలో మూడో వార్డు మెంబర్ స్థానానికి వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థిగా శిష్టు కుంతమ్మ మాత్రమే నామినేషన్ వేయడంతో ఆమె ఏకగ్రీవమయ్యారు. ఆమెకు అధికారులు శనివారం ధ్రువీకరణ పత్రం అందజేశారు.



వజ్రపుకొత్తూరు: విజయం సాధించిన కృష్ణారావుకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారి ధనుంజయరావు



టెక్కలి: విజయం సాధించిన పావనికి ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న పోలింగ్ అధికారులు

సర్పంచ్‌గా ఇంద్రవేణి విజయం

నందిగాం: మండలంలోని అన్నాపురం పంచాయతీ సర్పంచ్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో వైఎస్సార్‌సీపీ బలపర్చిన బార్నాన ఇంద్రవేణి ఘన విజయం సాధించారు. అన్నాపురం సర్పంచ్ బార్నాన దామోదరరావు మృతితో జరిగిన ఉప ఎన్నికలో దామోదరరావు భార్య ఇంద్రవేణి వైఎస్సార్‌సీపీ మద్దతుతో పోటీలో నిలిచారు. ఎన్నికలో మొత్తం 775 ఓట్లు ఉండగా 633 ఓట్లు పోల్ అయ్యాయి. వీటిలో ఇంద్రవేణి 353 ఓట్లు సాధించగా, తెలుగుదేశం బలపర్చిన బార్నాన తిరుపతిరావుకు 264 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఒక ఓటు నోటాకు పడగా 15 ఓట్లు చెల్లినివి. దీంతో ఇంద్రవేణి 89 ఓట్ల మెజారిటీతో గెలిపొందారు. విజయం సాధించిన ఇంద్రవేణికి టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి తదితరులు అభినందనలు తెలిపారు.

ఎక్కువ కేసులు రాజీకి కృషి చేయండి



మాట్లాడుతున్న జడ్జి భరణి

కోటబొమ్మాళి: సెప్టెంబర్ 9వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేందుకు కృషి చేయాలని శ్రీకాకుళం ఎక్సైజ్ కోర్టు ఫస్టుక్లాస్ మెజిస్ట్రేట్ డి.భరణి అన్నారు. స్థానిక కోర్టులో పోలీసు అధికారులు, న్యాయవాదులతో సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ క్రిమినల్, వరకట్న నిషేధం, యాక్సిడెంట్ కేసులను గుర్తించి ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో కోర్టు ఏపీపీ డి.హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై ప్రచారం



ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న నాయకులు

పలాస: మండలంలోని బొడ్డపాడు గ్రామంలో ప్రభుత్వ పథకాలపై వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తామాడ మదన్, వైఎస్సార్‌సీపీ బొడ్డపాడు గ్రామ అధ్యక్షుడు బుడత ధనరాజు, దాసరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సంక్షేమ పథకాలు



సంక్షేమ పథకాలు వివరిస్తున్న దువ్వాడ వాణి

- దువ్వాడ వాణి
- పలు గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం

టెక్కలి: రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతీ కుటుంబానికి పారదర్శకంగా సంక్షేమ అందుతున్నాయని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. మండలంలోని గంగాధరపేట, వీఆర్‌కేపురం గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎ.సరోజనమ్మ, ఎంపీటీసీ బి.దేవయాని, నాయకులు ఎస్.ధర్మారావు, బి.లక్ష్మీపతి, బి.విశ్వనాథం, ఎస్.కృష్ణ, ధవళ కృష్ణ, బి.భుజంగరావు, బి.మల్లేశ్వరరావు, గిరిబాబు, బి.ఉదయ్, బి.రాజేష్, సీహెచ్ శివ, డి.కూర్మారావు, బి.డిల్లేశ్వరరావు, హర్ష, అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికల విజయానికి నాంది

ఉప ఎన్నికల్లో సాధించిన విజయం, సార్వత్రిక ఎన్నికల విజయానికి నాంది అని దువ్వాడ వాణి అన్నారు. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో భాగంగా టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ తరఫున పోటీచేసి, విజయం సాధించిన అభ్యర్థులను టెక్కలిలో శనివారం ఆమె అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టెక్కలి ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ వైద్యం అందేలా చర్యలు

ఇచ్ఛాపురం రూరల్: గ్రామీణ మారుమూల ప్రాంతాల్లోని ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ బోర పుష్ప సూచించారు. మండలంలోని కొళిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం నిర్వహించిన పీహెచ్‌సీ అభివృద్ధి సలహా మండలి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలుగా వైద్య సిబ్బందితో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్‌లతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఏఎన్ఎంలు తెలుపగా ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు వైద్య సహాయం అందేది కాదని, ప్రస్తుతం ఆస్పత్రుల్లో పూర్తిస్థాయిలో సిబ్బంది ఉన్నారని పేర్కొన్నారు. ఇంటింటా ఫ్యామిలీ డాక్టర్, 108, 104 వంటి పథకాలతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజల వద్దకే వైద్యం అందిస్తుందన్నారు.

సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీలు కారంగి మోహనరావు, దక్కత నూకయ్యరెడ్డి, సర్పంచ్ సంతోష్ మండలా, లోపింటి దీనబంధు రెడ్డి, ఆశి పురుషోత్తమరెడ్డి, వైద్యాధికారి డాక్టర్ రేవతి భేరి, సీహెచ్‌వో ఝాన్సీలక్ష్మీభాయి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో వజ్రపుకొత్తూరు

- ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి
- సజావుగా మండల సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీ నీలవేణి

వజ్రపుకొత్తూరు: నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో వజ్రపుకొత్తూరు మండలం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాడు– నేడు పనుల మంజూరులో మండలానికి అత్యధికంగా కేటాయింపులు చేశారన్నారు. మంచినీళ్లపేట మినీ జెట్టీని హార్బర్‌గా అభివృద్ధి చేసేందుకు సైతం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలియజేశారు. ఇంటింటా శుద్ధ జలాల పంపిణీతో పాటు అక్కుపల్లి రహదారి, పూండి రహదారికి నిధులు మంజూరు చేయడమే కాకుండా వెంకటాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రూ.1.78 కోట్లతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. మండల అభివృద్ధికి కృషి చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజులకు కృతజ్ఞతలు తెలిపారు.

అధికారులపై సభ్యుల మండిపాటు

సమావేశంలో భాగంగా వివిధ శాఖల పనితీరుపై సభ్యులు చర్చించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ ఏఈఈ శ్రీకాంత్ జాడే కరువైందని ఇళ్ల మంజూరు, నిర్మాణాల విషయంలో సర్పంచ్‌లకు సమాచారం ఇవ్వడం లేదంటూ అక్కుపల్లి సర్పంచ్ లండ లోలాక్షి అసంతృప్తి వ్యక్తం చేశారు. నగరంపల్లి, శివరాంపురం అంగన్‌వాడీ వర్కర్ల అవినీతిపై చర్యలు తీసుకోవాలని గత సమావేశంలో ఫిర్యాదు చేసినా, నేటి వరకు ఐసీడీఎస్ అధికారులు విచారణ చేపట్టలేదని పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశవరావు మండిపడ్డారు. కొంతమంది అంగన్‌వాడీ కార్యకర్తల తీరు బాగోలేదని సూపర్‌వైజర్లు పరిశీలించడం లేదని అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని చెప్పినా ఎవరూ స్పందించడం లేదని, మండలానికి పూర్తిస్థాయి ఏఈఈ లేకపోవడంతో బ్రేక్ డౌన్‌లు, ఇతర విద్యుత్ సమస్యలు ఉన్నాయని సభ్యులు సభ దృష్టికి తీసుకెళ్లారు. ఉపాధి హామీ పథకంలో పనులు ఇష్టానుసారంగా చేపడుతున్నారని, చెరువు పనులు తప్ప రైతులకు ఉపయోగపడే గోర్జీలు, పంట కాలువల్లో పూడిక తీసే పనులు చేపట్టడం లేదని కొమరల్తాడ సర్పంచ్ చింత రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యానవన శాఖ అధికారి కె.సునీత మాట్లాడుతూ.. మండలం ఆయిల్ ఫాం సాగుకు అనుకూలమంటూ శాస్త్రవేత్తల బృందం తేల్చిందన్నారు. ఔత్సాహికులైన రైతులు దీనిపై దృష్టి సారించాలని సూచించారు. రెండు, మూడు గ్రామాల రైతులు క్లస్టర్‌గా ఏర్పడి ఐదు ఎకరాల నుంచి సాగుకు ముందుకు వస్తే కంపెనీ ప్రతినిధులే మొక్కలు ఇచ్చి మార్కెటింగ్, పెంపకం అయ్యే ఖర్చు భరిస్తారని తెలిపారు. సమావేశంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, ఎంపీడీవో సీహెచ్ ఈశ్వరమ్మ, ఉప తహసీల్దార్ వి.గిరిరాజ్, వైస్ ఎంపీపీలు తమ్మినేని శ్రావణి, వంక రాజు, విప్ తిర్రి గుణ తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకూ మన ప్రభుత్వం నేడు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి 6వ వార్డు పెసరపాడు, అంతరకుడ్డ పరిసర ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 7 గంటల నుంచి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు హాజరవుతారని తెలియజేశారు. కౌన్సలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని అనంతపురం 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మతులు నిర్వహించడంతో పాటు కొన్నిచోట్ల చెట్టుకొమ్మలు తొలగిస్తున్న దృష్ట్యా ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పలాస ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాశీబుగ్గ, అనంతపురం సబ్‌స్టేషన్ల పరిధిలో ఉన్నటువంటి రామకృష్ణాపురం, జగనన్న కాలనీ, ఇంగిలిగాం, జీఎంఆ, ఇండస్ట్రియల్, శ్రీనివాస్‌నగర్, నెహ్రూనగర్, రోటరీనగర్, ఎండీవో కార్యాలయ ప్రాంతం, పాత జాతీయ రహదారి, చినబడం, నర్సిపురం, రైల్వేగేటు, పెసరపాడు, అంతరకుడ్డ, తాళ్లభద్ర, పద్మనాభపురం, కాలనీ, అంబుసోలి, నీలావురం, జేఆర్‌పురం, నెమలినారాయణపురం, రెంటికోట గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

టెక్కలి రూరల్: టెక్కలిలోని పలు వీధుల్లో విద్యుత్ సరఫరాకు ఆదివారం అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఈఈ వి.ఎ.రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రావివలస సబ్‌స్టేషన్ పరిధిలో కొత్తగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని కావున, సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి 2 గంటల వరకు సరఫరా నిలిపివేయబడుతుందన్నారు.

'ఎన్నికలు ఎప్పుడొచ్చినా వైఎస్సార్‌సీపీదే విజయం'

వజ్రపుకొత్తూరు: రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైఎస్సార్‌సీపీదే విజయమని ఆ పార్టీ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, సర్పంచ్ కర్ని శ్రీను, పార్టీ మండల అధికార ప్రతినిధి కొల్లి రమేష్, క్లస్టర్ ఇన్‌చార్జి మద్దిల హరినారాయణ అన్నారు. శనివారం ఉద్దానం గోపినాథపురంలో వారు మాట్లాడుతూ.. టీడీపీ, జనసేన లాంటి పార్టీలు ఎన్ని కలిసి వచ్చినా వారికి రానున్న ఎన్నికల్లో పరాభవం తప్పదన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో రాష్ట్రంలోని ప్రతీ గ్రామం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని తెలియజేశారు. అర్హులైన ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీటీసీ సభ్యుడు కె.లోకనాథం, గ్రామ పార్టీ అధ్యక్షుడు కె.మోహనరావు, కర్ని జోగారావు, కె.కృష్ణారావు, దశరథరావు తదితరులు పాల్గొన్నారు.

వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

సోంపేట: పేద ప్రజల వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని స్థానిక సర్పంచ్ నగిరి ప్రభావతి అన్నారు. సోంపేట మేజర్ పంచాయతీలో జెమ్స్ ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పాడుగు కామేష్, ఉప సర్పంచ్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



సంక్షేమ పథకాలు వివరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- అర్జునాపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం

కంచిలి: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని కేసరపడ సచివాలయం ఎక్కల పంచాయతీ పరిధి అర్జునాపురం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని గుర్తించాలని కోరారు. అనునిత్యం ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, సర్పంచ్ రంగాల గాయత్రి, బెల్లుపడ సర్పంచ్ అయుధం జయరాం, మెండ ప్రకాశరావు, రంగాల శ్రీను, కప్పల యుగంధర్, రంగాల దీనబంధు, దేశెట్టి దాలిబంధు, తలగాన సంతోష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యం ప్రదర్శించాలి



కాశీబుగ్గ: మాట్లాడుతున్న సీఐ శ్రీనివాసరావు



కంచిలి: రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

కంచిలి: వృత్తి నైపుణ్యం ప్రదర్శించినప్పుడే ఫొటోగ్రాఫర్లు ఎక్కువ కాలం రాణిస్తారని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఇచ్ఛాపురం నియోజకవర్గస్థాయి ఉద్దానం ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను అధ్యక్షుడు ఎర్ర నరసింహం అధ్యక్షతన శనివారం నిర్వహించారు. దీనిలో భాగంగా రెడ్‌క్రాస్ సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో 45 మంది వరకు యువకులు రక్తదానం చేశారు. ఎంతోమంది ప్రాణాలను కాపాడే రక్తదాన శిబిరాన్ని ఫొటోగ్రాఫర్ల దినోత్సవం రోజున నిర్వహించడం ఆనందదాయకమన్నారు. అనంతరం రక్తదానం చేసినవారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.హైమావతి, ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ ఎస్.బాలరాజు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: వెయ్యి మాటలను ఒక్క ఫొటోలో చూపించేవాడే నిజమైన ఫొటోగ్రాఫర్ అని కాశీబుగ్గ సీఐ జి.శ్రీనివాసరావు అన్నారు. స్థానికంగా ఉన్నటువంటి ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ప్రపంచ ఫొటోగ్రాఫర్స్ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేద రోగులకు పండ్లు, రొట్టెలు, యాచికులకు భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు సవర లఖియా, కార్యదర్శి తాళ్లభద్ర నాగరాజు, గౌరవ అధ్యక్షుడు సంపతిరావు జయరాం, కోశాధికారి బర్ల బాలు, జామి వెంకటరమణ, తెప్పల చిట్టిబాబు, నూకల హేమసుందర్, గణేష్, గేదెల జానకిరావు, బమ్మిడి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

రైతు సంక్షేమానికి కృషి

కవిటి: రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, సర్పంచ్ పూడి వరప్రసాద్ అన్నారు. మండలంలోని జగతి ఆర్బీకే కేంద్రంలో రైతులకు ఎరువులను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేత పూడి వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ భూషణరాజు తదితరులు ఉన్నారు.

ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి

కవిటి: దేవాలయాల భద్రతపై పోలీసు శాఖతో పాటు స్థానికులు కూడా ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు సూచించారు. మండలంలోని వింధ్యగిరి కుతారిచండీ అమ్మవారిని శనివారం ఆయన దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆర్థిక సాయం అందజేత

నందిగాం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987వ సంవత్సరంలో పదో తరగతి చదివిన పెంటూరుకు చెందిన కూర్మాపు కృష్ణారావు ఇటీవల మృతి చెందాడు. దీంతో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. దీంతో ఆయనతో చదువుకున్న కొంతమంది రూ.38,500లను ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు.

ప్రతి ఇంటికీ తాగునీరు

సంతబొమ్మాళి: ప్రతి ఇంటికీ తాగునీరు అందించడమే లక్ష్యమని సర్పంచ్ ఎస్.ధనలక్ష్మి అన్నారు. మండలంలోని మరువాడ పంచాయతీ చొక్కరవానిపేట, గుడ్డి మీదపేట గ్రామాల్లో జల జీవన్ మిషన్ పనులను శనివారం ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎస్.రాజారావు తదితరులు పాల్గొన్నారు.

సంఘాలు ఏర్పాటు చేయాలి

ఇచ్ఛాపురం రూరల్: మండలంలో అధిక సంఖ్యలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని వెలుగు ఏపీఎం సనపల ప్రసాదరావు సూచించారు. స్థానిక మండల మహిళా సమాఖ్య భవనంలో గ్రామ సంఘ సహాయకులతో సమావేశం శనివారం నిర్వహించారు.

'వరుస క్రమంలో నాట్లు వేసుకోవాలి'



వరుస క్రమంలో వరినాట్లు వేస్తున్న దృశ్యం

కంచిలి: వరినాట్లును వరుస క్రమంలో వేసుకోవాలని ప్రకృతి వ్యవసాయం మండల యాంకర్ టి.వానందం సూచించారు. మండలంలోని అంపురం గ్రామంలో రైతు పసుపులేటి నీలకంఠంకు చెందిన రెండెకరాల పొలంలో వరుస క్రమంలో వరి నాట్లు వేసే ప్రక్రియను ప్రయోగాత్మకంగా శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా మండల యాంకర్ శివానందం మాట్లాడుతూ.. ఈ విధానం వలన విత్తన ఖర్చులతోపాటు లేబర్ ఖర్చులు కూడా తగ్గుతాయన్నారు. అదేవిధంగా పిలకశాతం బాగా ఎక్కువగా ఉండి, దిగుబడి అధికంగా వస్తుందన్నారు. కార్యక్రమంలో ఐసీఆర్పీలు, లీడ్ ఫార్మర్స్ పాల్గొన్నారు.